సాక్షి
ప్రకాశం
శనివారం । 7 । డిసెంబర్ । 2024



టార్గెట్ టెన్

పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా విద్యాశాఖ ఈ నెల 1 నుంచి వచ్చే ఏడాది మార్చి వరకు వంద రోజుల ప్రణాళిక రూపొందించింది. - 10లో..



అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఒంగోలులో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. - 10లో..

గరిష్టం/కనిష్టం
30/24

వాతావరణం

ఆకాశం మేఘావృతమై ఉంటుంది. వాతావరణంలో తేమ శాతం అధికం. చలిగాలులు వీస్తాయి.

న్యూస్‌రీల్

రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

● కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

చీమకుర్తి రూరల్: మండలంలోని ఇలపావులూరు సచివాలయ పరిధిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, స్థానిక ఎమ్మెల్యే బీ ఎన్ విజయకుమార్, మండల ప్రత్యేక అధికారి డ్వామా పీడీ జోసఫ్ కుమార్, పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కార మార్గమే ఈ గ్రామ రెవెన్యూ సదస్సులు అని అన్నారు. రెవెన్యూ సదస్సులో ఇచ్చిన ప్రతి అర్జీని ఆన్ లైన్ పోర్టల్లో రిజిస్టర్ చేసి ప్రతి రైతుకు రసీదు ఇస్తారని, రైతు ఇచ్చిన వినతులకు 45 రోజుల్లో పరిష్కార మార్గం దొరుకుతుందన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి రైతు కూడా ఈ రెవెన్యూ సదస్సును వినియోగించుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. రెవెన్యూ సదస్సుల్లో సదరు గ్రామ ప్రజలు 56 అర్జీలు భూ సమస్యలు, పెన్షన్స్, ఇంటి స్థలాలు, రైస్ కార్డుల కోసం ఇచ్చారు. సర్పంచ్ పులి రావనమ్మ, సచివాలయం సిబ్బంది, గ్రామస్తుల పాల్గొన్నారు.

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష రేపు



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ అత్తోట కిరణ్‌కుమార్

ఒంగోలు సిటీ: నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష ఈ నెల 8వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు నిర్వహించనున్నట్లు డీఈఓ అత్తోట కిరణ్‌కుమార్ తెలిపారు. ఒంగోలు డీఆర్ఆర్ఎం మున్సిపల్ హైస్కూల్‌లో చీఫ్ సూపరింటెండెంట్లకు, డిపార్టుమెంటల్ అధికారులకు శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ఈ పరీక్షలకు ఒంగోలులో 5 పరీక్ష కేంద్రాల్లో 1211 మంది విద్యార్థులు, మార్కాపురం డివిజన్‌లో 7 పరీక్షా కేంద్రాల్లో 1501 మంది, కనిగిరి డివిజన్‌లో 3 పరీక్ష కేంద్రాల్లో 658 మంది హాజరవుతున్నట్లు తెలిపారు. సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల హాల్‌టికెట్లు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బీఎస్ఈ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో యుడైస్ కోడ్‌ను ఉపయోగించి లాగిన్ అయి విద్యార్థుల హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఎవరికైనా హాల్ టికెట్లు రాకపోతే వెంటనే జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఒంగోలులోని పరీక్షల విభాగంలో సంప్రదించాలని కోరారు.


కళా ఉత్సవ్ విజేతలకు బహుమతులు

సంతనూతలపాడు: మండలంలోని మైనంపాడు జిల్లా విద్యా శిక్షణ సంస్థలో రెండు రోజులుగా నిర్వహించిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో విజేతలకు శుక్రవారం సాయంత్రం డైట్ ప్రిన్సిపాల్ సోమా సుబ్బారావు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఏ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2024- 25 సంవత్సరానికి సంబంధించి మైనంపాడు డైట్ కళాశాలలో గురు, శుక్రవారాల్లో జిల్లాస్థాయి కళా ఉత్సవ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కందుకూరు బి.ఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యార్థి ఎస్ లాస్య శ్రీ గాత్ర సంగీతంలో ప్రథమ స్థానంలో నిలిచారు. సంతనూతలపాడు మండలం చిలకపాడు హైస్కూల్ విద్యార్థి పీ హనీ వాద్య సంగీతంలో ముందంజలో నిలిచారు. ఎర్రబాలెం హైస్కూల్ విద్యార్థిని పి.పావని నాట్యంలో ప్రథమ స్థానంలో నిలిచారు. సంతనూతలపాడు హైస్కూల్ విద్యార్థిని కే రిషిక నాటిక కళలో ప్రథమ స్థానంలో నిలిచారు. సంతనూతలపాడు హైస్కూల్ విద్యార్థిని జి.జాహ్నవి దృశ్య కళల్లో విజేతగా నిలిచారు. హైస్కూల్ విద్యార్థిని కే నవదుర్గ సాంప్రదాయ కథల పోటీల్లో ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్స్ ను డైట్ ప్రిన్సిపాల్ సుబ్బారావు పంపిణీ చేశారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు ఎం మురళీ కృష్ణ, ఏం మల్లికార్జున, సీహెచ్ మాధవి లత, ఎం రాజకుమారి వ్యవహరించారు. కళారూపాలపై జిల్లా విద్యాశాఖ అధికారి ఏ కిరణ్ కుమార్ ప్రత్యేకంగా వివరించారు.

కూటమి వారి రేషన్ కేటుగాళ్లు..!

నిరుపేదల కడుపు నింపాల్సిన రేషన్ బియ్యాన్ని కూటమి నేతలు బొక్కేస్తున్నారు. లబ్ధిదారులకు చేరక ముందే బియ్యం పక్కదారిపడుతోంది. మండల స్థాయిల్లో సిండికేట్లను ఏర్పాటు చేసుకుని పీడీఎస్ బియ్యాన్ని పక్కదారి పట్టించేస్తున్నారు. అధికారంలోకి రాగానే పథకం ప్రకారం రేషన్ దుకాణాలన్నీ చేజిక్కించుకున్న కూటమి నాయకులు నామమాత్రంగా లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఈ దందా బయట పడుతోంది కూడా అధికార పార్టీ నాయకుల మధ్య లుకలుకలతోనే. నేతల మధ్య ఆధిపత్య పోరుతో ఒకరిపై ఒకరు అధికారులకు ఫిర్యాదు చేసుకుంటున్నారు. ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది ఉప్పుగుండూరు వ్యవహారం.

- పేదల బియ్యాన్ని మింగేస్తున్న కూటమి నేతలు
- నేతల మధ్య ఆధిపత్యపోరులో బయటకు వస్తున్న దందా
- బియ్యం డంప్ సమాచారమిచ్చింది తెలుగు తమ్ముళ్లే
- ఇద్దరు ఎమ్మెల్యేల మధ్య చిచ్చు రాజేసిన ఉప్పుగుండూరు వ్యవహారం
- మీడియాకు పొక్కిందంటూ చేతులెత్తేసిన అధికారులు
- అధికారులపై ఒత్తిడి చేసిన ఒంగోలు కీలక నేత
- కేసు తీవ్రతను తగ్గించేలా అధికారుల యత్నాలు



సాక్షి ప్రతినిధి, ఒంగోలు: జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా జోరుగా కొనసాగుతోంది. రాత్రయిందంటే చాలు అక్రమ రేషన్ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. టన్నులు కొద్దీ రేషన్ బియ్యాన్ని దర్జాగా తరలిస్తున్నారు. ఒంగోలు నుంచి కొండపి, సింగరాయకొండ, చీమకుర్తి, దర్శి, సంతనూతలపాడు, కనిగిరి, మార్కాపురం, యర్రగొండపాలెం వరకు రేషన్ బియ్యం జిల్లా సరిహద్దులు దాటిపోతోంది. పోలీసు, రెవెన్యూ అధికారుల అండదండలతో అధికార పార్టీ నాయకులు బియ్యం అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రతి మండలంలోనూ కనీసం 15 నుంచి 20 మంది దాకా టీడీపీ, జనసేన నాయకులు ఈ అక్రమ దందా చేస్తున్నట్లు సమాచారం. కొన్ని మండలాల్లో టీడీపీ నాయకుల మధ్య ఆధిపత్య పోరు జరుగుతోంది. మరి కొన్ని చోట్ల టీడీపీ మనల్ని పట్టించుకోవడం లేదంటూ జనసేన నాయకులు మండిపడుతున్నారు. అవకాశం కోసం ఎదురు చూస్తూ అధికారులకు ఉప్పందిస్తున్నారు. ఆ కోవలోకే వస్తుంది నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరులో అధికారులు దాడులు చేసి పట్టుకున్న బియ్యం వ్యవహారం. టీడీపీలో రెండు గ్రూపుల మధ్య జరుగుతున్న ఆధిపత్య పోరులో భాగంగా ఒక గ్రూపునకు చెందిన నాయకులు స్వయంగా అధికారులకు ఫోన్ చేసి బియ్యం అక్రమ రవాణా సమాచారాన్ని అందించారు. ఇదిప్పుడు జిల్లాలో సంచలనంగా మారింది. ఇది అధికార తెలుగు దేశం పార్టీలో ఇద్దరు ఎమ్మెల్యేల మధ్య చిచ్చు రాజేసింది. పెద్ద మొత్తంలో పట్టుబడిన రేషన్ బియ్యాన్ని విడిపించుకునేందుకు ఒక ఎమ్మెల్యే ఆపసోపాలు పడుతున్నారు. అధికారులకు ఫోన్ల మీద ఫోన్లు చేసి ఒత్తిడి చేసినట్లు సమాచారం.

పగలు బంద్..రాత్రంతా రైస్ మిల్లు బిజీ...

ఉప్పుగుండూరు గంగమ్మ సెంటర్లో ఉన్న రైస్ మిల్లును ఒంగోలుకు చెందిన నానీ అనే వ్యక్తి లీజుకు తీసుకొని నడుపుతున్నాడు. ఈ రైస్ మిల్లు పగలంతా మూసి ఉంటుంది. రాత్రయితే చాలు ఫుల్ బిజీగా ఉంటుంది. దీంతో గ్రామస్తులకు అనుమానం వచ్చింది. ఇక్కడేదో జరుగుతుందని కన్నేశారు. ఈ రైస్ మిల్లులో రేషన్ బియ్యం పాలిషింగ్, రిసైక్లింగ్ జరుగుతున్నట్లు గమనించారు. ఇంతకూ ఈ అక్రమ దందా చేస్తున్నదెవరని ఆరా తీయగా ఒంగోలుకు చెందిన ఓ టీడీపీ కీలక నేత అనుచరుడి ద్వారా ఈ రేషన్ దందా చేస్తున్నట్లుగా తెలిసింది. వాస్తవానికి ఉప్పుగుండూరు మండలం సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోకి వస్తుంది. దీంతో రేషన్ అక్రమాలను టీడీపీ నాయకులు కొందరు సంతనూతలపాడు ప్రజాప్రతినిధి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

అధికారులకు సమాచారం ఇచ్చింది టీడీపీ నేతలే..

ఉప్పుగుండూరులోని రైస్ మిల్లులో భారీగా రేషన్ బియ్యం నిల్వలు ఉన్నట్లు గమనించిన సంతనూతలపాడు టీడీపీ నాయకులు జాయింట్ కలెక్టర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఆయన ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, నాగులుప్పలపాడు తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, డీఎస్ఓ పద్మశ్రీలతో కలిసి గురువారం అర్ధరాత్రి రైస్ మిల్లు మీద దాడులు నిర్వహించారు. అయితే గోడౌన్ దగ్గరకు వచ్చిన అధికారులకు మొదట తాళం ఇచ్చేందుకు సిబ్బంది నిరాకరించారు. అధికారులు ఎంత చెప్పినా వినలేదు. ఇక లాభం లేదని భావించిన అధికారులు స్వయంగా చొరవ చూపించడంతో తాళం తీసుకొని లోపలకు వెళ్లారు.

లోపల భారీ రేషన్ బియ్యం డంప్ ఉండడం చూసి అధికారులు నోరెళ్లబెట్టినట్లు తెలుస్తోంది. ఒకటి రెండు కాదు ఏకంగా 3 వేల బస్తాలకు పైగా రేషన్ బియ్యం ఉన్నట్లు సమాచారం. ఈ విషయం రెవెన్యూ శాఖలో సంచలనం సృష్టించింది.

ఫోన్ల మీద ఫోన్లు...

రేషన్ బియ్యం అక్రమ నిల్వలపై రెవెన్యూ అధికారులు దాడులు చేసిన విషయం తెలిసిన వెంటనే ఒంగోలుకు చెందిన కీలక నేత రంగ ప్రవేశం చేసినట్లు సమాచారం. ఎలాంటి కేసులు నమోదు చేయవద్దంటూ ఒకటికి నాలుగు సార్లు ఫోన్లు చేసి అధికారులపై తీవ్రమైన ఒత్తిడి చేసినట్లు తెలిసింది. అయితే అప్పటికే ఈ విషయం మీడియాలో పొక్కడంతో అధికారులకు ఏం చేయాలో పాలుపోలేదు. తమ చేయిదాటి పోయిందని చెప్పడంతో ఏదో ఒకటి చేయమని ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. దాంతో తలలు పట్టుకున్న అధికారులు చివరికి కేసు తీవ్రతను తగ్గించాలని నిర్ణయానికి వచ్చినట్లు చెప్పుకుంటున్నారు. అధికారుల దాడుల్లో 3 వేల బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్న అధికారులు కేవలం 1547 బస్తాలు మాత్రమే లెక్క చూపించి కేసు నమోదు చేసినట్లు ప్రకటించి చేతులు దులుపుకున్నారు.

నాకు చాలా పనులు ఉన్నాయి...అర్థం చేసుకోండి: ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న

''నాకేమీ తెలియదు. జాయింట్ కలెక్టర్ చెప్పడంతో ఉప్పుగుండూరు వెళ్లాను. రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొని డీఎస్ఓకు అప్పగించాను. నేను పంచనామా కూడా చేయలేదు. నాకు రెవెన్యూ సదస్సులు, ఇతర పనులు చాలా ఉన్నాయి. నన్ను అర్థం చేసుకోండని'' ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న ''సాక్షి''తో చెప్పారు. ఇదిలా ఉండగా డీఎస్ఓ వివరణ కోసం ప్రయత్నించగా ఆమె ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

ఎస్సీ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొమ్ము్మరి



ఒంగోలు సిటీ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొమ్మూరి కనకారావును ఆ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మాదిగ కార్పొరేషన్ చైర్మన్ గా పనిచేశారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

● ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ డా.పద్మజ హెచ్చరిక

ఒంగోలు టౌన్: జిల్లాలో రిజిస్టర్ స్కానింగ్ సెంటర్లు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని, అందుకు విరుద్ధంగా ఎవరైనా సరే లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ డా.పద్మజ హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పీసీ, పీఎన్‌డీ చట్టం ప్రకారం రిజిస్టర్ అయిన స్కానింగ్ సెంటర్లలో ఇక్కడ లింగనిర్ధారణ పరీక్షలు చేయరు అనే బోర్డును తెలుగు, ఇంగ్లిషు భాషల్లో ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రిస్కిప్షన్ ప్యాడ్, బిల్ బుక్‌లలో కూడా ముద్రించాలని చెప్పారు. ప్రతి స్కానింగ్ సెంటర్‌లోనూ రిజిస్టర్ సర్టిఫికెట్ ను రిసెప్షన్, వెయిటింగ్ హాలు, స్కాన్ రూంలో కనిపించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. స్కానింగ్ చేసే వైద్యుడి విద్యార్హత సర్టిఫికెట్ల వివరాలతో పాటుగా సిబ్బంది విద్యార్హతలను కూడా తెలియజేస్తూ ఒక బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఫామ్ ఎఫ్ రిపోర్టు, బిల్ బుక్కులలో పేర్కొన్న వివరాలు ఒకే విధంగా ఉండాలని, సంబంధిత రిజిస్టర్లను రెండేళ్లపాటు అందుబాటులో ఉంచాలని చెప్పారు. స్కాన్ తీసిన ఇమేజీలను స్కాన్ మిషన్లో భద్రపరచాలని, గర్భిణుల డిక్లరేషన్ వివరాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. స్కానింగ్ సెంటర్లో చేసే మార్పులు చేర్పులను, చిరునామా మార్పులుంటే వాటి వివరాలను పీసీ, పీఎన్‌డీ వెబ్ పోర్టల్‌లో నమోదు చేసిన తరువాత అనుమతులు మంజూరైనప్పుడు మాత్రమే చేయాలని డీఎంహెచ్ఓ తెలిపారు.

సమావేషాలు

తల్లికి వందనం ఎగనామం పెట్టి పేద విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మోసం చేసింది. స్కూళ్లలో మధ్యాహ్న భోజనానికి సరిగ్గా నిధులివ్వకుండా విద్యార్థులకు పౌష్టికాహారాన్ని దూరం చేసింది. మొత్తంగా విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేసింది. తామేదో ఘనకార్యం చేశామన్నట్టుగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలంటూ సరికొత్తగా డైవర్షన్ డ్రామాకు తెర తీసింది. దీనికి కూడా అరకొరగా నిధులు విదిల్చింది. సమావేశాల నిర్వహణ సందర్భంగా పోటీలు నిర్వహించి బహుమతులకు ఇచ్చేందుకు అవసరమై నిధులను ఉపాధ్యాయులే సమకూర్చుకోవాలని ఆదేశాలిచ్చింది. విద్యా కార్యక్రమానికి సైతం రాజకీయ రంగు పులుముతోంది. ఈ సమావేశానికి టీడీపీ నేతలను తప్పని సరిగా పిలవాలంటూ హుకుం జారీ చేయడంతో ఉపాధ్యాయ సంఘాలు నివ్వెరపోతున్నాయి.

- పేరెంట్, టీచర్స్ సమావేశం పేరుతో హంగామా
- ఆరు నెలల్లో విద్యారంగాన్ని ధ్వంసం చేసిన ప్రభుత్వం
- తల్లికి వందనం పేరుతో దగా
- సబ్జెక్ట్ టీచర్లు లేక.. అటకెక్కిన సిలబస్
- నాడు–నేడు అభివృద్ధి పనులకు పంగనామాలు
- నిర్వహణకు మెనూ చాంతాడంత.. నిధులు కొసరంత
- బహుమతులకు చందాలు సేకరించాలంటూ ఉపాధ్యాయులపై భారం
- పరీక్షల సమయంలో ఈ ప్రచారంపై వెల్లువెత్తుతున్న విమర్శలు



పేరెంట్స్, టీచర్స్ సమావేశాలకు బొమ్మలు గీస్తున్న చిన్నారులు

ఒంగోలు సిటీ:

పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ (పీటీఎం).. డైవర్షన్ రాజకీయంగా కనిపిస్తోంది. విద్యా సంవత్సరం పూర్తమవుతున్నా.. తల్లులకు ఇస్తామన్న తల్లికి వందనం ఇవ్వలేదు. ఇంకో వైపు స్కూళ్లలో నాడు–నేడు పనులు నిలిపివేసింది. స్కూళ్లలో నాణ్యమైన మెనుకు మంగళం పలికింది. అంతకంటే ప్రధానంగా ప్రభుత్వం పాఠశాల్లో ఇంగ్లిష్ మీడియంతో పాటు సీబీఎస్ఈ వంటి అత్యున్నత ప్రమాణాలతో కూడి విద్యా ప్రణాళికను ఈ ప్రభుత్వం రద్దుచేసింది. మొత్తంగా విద్యారంగంపై ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత రావడంతో ఈవిషయాన్ని డైవర్షన్ చేయడానికి పీటీఎం పేరుతో శనివారం కూటమి ప్రభుత్వం ఆర్భాటం చేస్తోంది. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా హాజరవుతారంటూ ప్రకటనలు చేస్తోంది. సాధారణంగా నిర్వహించే సమావేశాలను ప్రభుత్వ పెద్దలు హంగామా చేస్తుండడంపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

హంగామా తప్ప ఏమీలేదు..

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు 2,407 ఉన్నాయి. అందులో 1,90,410 మంది విద్యార్థులు చదువుతున్నారు. శనివారం నిర్వహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని స్కూళ్లలో నిర్వహిస్తున్నారు. అయితే నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం రూ.49 లక్షలు విదిల్చింది. సమావేశాల నిర్వహణ, విద్యార్థుల తల్లిదండ్రులకు పోటీలు, వారికి బహుమతుల బహూకరణకు ప్రభుత్వం ఇచ్చింది ఒక మూలకు సరిపోదు. అయితే ఇందులో ప్రభుత్వం చిన్న మెలిక పెట్టింది. ఆటల పోటీల నిర్వహణ, బహుమతులకు అవసరమైన నిధులను ఉపాధ్యాయులే సేకరించాలని ప్రకటించడంపై ఉపాధ్యాయులు ఖంగుతిన్నారు. పిల్లలకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు నిధుల సమీకరణ చేయాలంటే ఎలా అంటూ ఉపాధ్యాయ సంఘాలు మండి పడుతున్నాయి.

తెలుగుదేశం వారినే పిలవాలి...

పేరెంట్స్ టీచర్స్ సమావేశాలకు ప్రభుత్వం రాజకీయ రంగును పులిమింది. కార్యక్రమాలకు తప్పనిసరిగా తెలుగుదేశం నాయకులని పిలవాలని ఆదేశాలు జారీ చేసినట్లు కొన్ని ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి. వారికి సరైన ప్రాధాన్యత ఇవ్వాలని వారి చేతుల్లోనే కార్యక్రమం జరగాలని మౌఖికంగా ఆదేశాలు ఉండటంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉపాధ్యాయులు ఉన్నారు.

నిబంధనలతో సతమతం...

ఉదయం 9 గంటల నుంచి నిర్వహించే కార్యక్రమాలకు 13 రకాల కమిటీలు ఏర్పాటు చేయాలని అందులో తప్పనిసరిగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉండాలని నిబంధన విధించారు. పాఠశాలలను అందంగా అలంకరించడమే కాక, వచ్చే వారికి పూలతో ఘనంగా స్వాగతం పలకాలంటూ నిబంధన విధించారు. ఇప్పటి వరకు జరిగిన ఫార్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షల ఫలితాలతో హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు తల్లిదండ్రులకు ఇవ్వడమే కాకుండా విద్యార్థుల ప్రగతి గురించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించాలి. తల్లిదండ్రులు వంద శాతం హాజరయ్యేలా ఉపాధ్యాయులపై బాధ్యత పెట్టారు. మరోపక్క వ్యవసాయ పనుల సీజను కావడంతో వెళ్లి పిలిచినా తల్లిదండ్రులు వచ్చే అవకాశం లేదని.. మరి వంద శాతం హాజరు ఎలా చూపాలని వాపోతున్నారు.

పరీక్షల సమయంలో అవసరమా..?

ఈ నెల 9వ తేదీ నుంచి జిల్లాలో సమ్మెటివ్ 1 పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అలాగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవుతున్నారు. ఇంత కీలక సమయంలో ఉపాధ్యాయులు పేరెంట్స్, టీచర్స్ సమావేశం ఎలా నిర్వహిస్తారని ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరీక్షల సీజన్‌లో టీచర్లు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాల్సిన సమయంలో ఇలాంటి సమావేశాలు అవసరమా అంటూ ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఉపాధ్యాయులను ఇతర కార్యక్రమాలకు దూరంగా ఉంచి కేవలం పాఠాలు చెప్పేలా చర్యలు తీసుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. శిక్షణ కార్యక్రమాలు, వివిధ రకాల యాప్‌లో నమోదుతో ఇబ్బందులు పెట్టిందన్న విమర్శలు ఉన్నాయి. ఇది చాలదన్నట్టు పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు అంటూ ప్రభుత్వం నేడు హడావుడి చేస్తోంది. ఇదే కార్యక్రమంపై వారం రోజులుగా ఉపాధ్యాయులంతా బిజీబిజీగా ఉన్నారు. అంతే కాకుండా ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీనిపై అన్ని వైపుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, పార్టీ నాయకులు

అంబేడ్కర్ జీవితం ఆదర్శనీయం

● జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ఒంగోలు సిటీ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని భావితరాలు ముందుకు సాగాలని జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ 68 వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ చుండూరు రవిబాబు ముఖ్యఅతిథులుగా పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమాన్ని ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు పసుమర్తి గోపీచంద్, ఒంగోలు నగర అధ్యక్షుడు కఠారి శంకరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకిచ్చే ఘనమైన నివాళి అన్నారు. రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి బీఆర్.అంబేడ్కర్ అని కొనియాడారు. ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చుండూరు రవిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం కాకుండా లోకేష్ రచించిన రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుండటం దురదృష్టకరమన్నారు. సమసమాజ స్థాపనే లక్ష్యంగా అంబేడ్కర్ ఆశయాలు కొనసాగాలన్నారు. కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సమస్యలను పక్కదారి పట్టించడం, కూటమి ప్రభుత్వం తన లోపాలను కప్పిపుచ్చుకునేందుకు ఎదుటి వారిపై బురదచల్లడం, డైవర్షన్ పాలిటిక్స్ చేయడం, అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దామరాజు క్రాంతికుమార్, బొట్ల సుబ్బారావు, కె.ఆదెన్న, వి.వెంకటరెడ్డి, బడుగు ఇందిర, బత్తుల ప్రమీల, రొండా అంజిరెడ్డి, మీరావలి, ఎం.సూర్యరాజేష్, మహానందరెడ్డి, ఎం.రవీంద్రరెడ్డి, జి.మేరీకుమారి, వడ్లమూడి వాణి, డి.ప్రసన్న, కె.వెంకటేశ్వర్లు, మేళం మధు, ఆర్టీసీ వెంకటరావు, కాశిరెడ్డి, శ్రీహరి, నల్లమాలపు కోటి, సురేష్‌బాబు, జనార్ధనరెడ్డి, మండల రాజేష్, హౌసింగ్‌బోర్డు చిన్న, ఫణిదపు సుధాకర్, పిగిలి శ్రీను, తమ్మిశెట్టి కిషోర్, చరమల చక్రపాణి, జి.దుర్గా, పాలపర్తి సుబ్బారావు, రాము, జిలానిబాషా, తోటపల్లి రవి, గోనెల శివకుమార్, సాయినాథ్, దేవ, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లను మోసగించిన ప్రభుత్వం

ఒంగోలు అర్బన్: గ్రామ, వార్డు వలంటీర్లను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని ఎన్నికల ముందు వలంటీర్లను తొలగించబోమని, నెలకు రూ.10 వేలు గౌరవ వేతనం ఇస్తామని హామీ ఇచ్చిన కూటమి నేతలు ప్రభుత్వంలోకి రాగానే నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామ, వార్డు వలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ హుమాయున్ బాష మండిపడ్డారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అద్దంకి బస్టాండ్ నుంచి ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హుమాయున్ మాట్లాడుతూ వలంటీర్లను వెంటనే విధుల్లోకి తీసుకుని నెలకు రూ.10 వేల గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వారి ఉద్యోగ భద్రత ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వలంటీర్లకు రావాల్సిన వేతన బకాయిలు కూడా వెంటనే చెల్లించాలన్నారు. వలంటీర్లతో బలవంతంగా రాజీనామాలు చేయించిన వారిపై చర్యలు తీసుకుని రాజీనామాలు చేసిన వలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలన్నారు. దీనిలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు విక్టర్‌బాబు, ఉపాధ్యక్షుడు జీవన్‌కుమార్, గౌస్‌బాష, రాము, నాగఅంజలి, రమేష్, గాయత్రి, రవి పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న వలంటీర్లు

క్లుప్తంగా

హత్య కేసులో నిందితుడు ఉరివేసుకుని ఆత్మహత్య



రాజా మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై చౌడయ్య

యర్రగొండపాలెం: ఒక హత్య కేసులో నిందితుడిగా ఉన్న ఓరుగంటి రాజా (32) శుక్రవారం వేకువజామున చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. హత్య కేసులో రాజాను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. ఇటీవల బెయిల్‌పై బయటకు వచ్చి కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో మద్యానికి బానిసైన రాజా ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై చౌడయ్య తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలి

ఒంగోలు అర్బన్: మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ సంబంధిత అధికారులకు స్పష్టం చేసారు. ప్రకాశం భవనంలో జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నివారణ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. దీనిలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల కట్టడిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అందుకోసం ప్రత్యేకంగా ఈగిల్ వ్యవస్థను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. జిల్లాలో ప్రత్యేకంగా బంగారు బాల్యం కార్యక్రమాన్ని రూపొందించినందున మాదక ద్రవ్యాల వినియోగంతో విద్యార్థులకు కలిగే సామాజిక, ఆరోగ్య దుష్ప్రభావాలను, కేసుల్లో చిక్కుకుంటే చట్టపరంగా ఎదురయ్యే శిక్షల గురించి అవగాహన కల్పించాలన్నారు. ఆ దిశగా విద్యా సంస్థల్లో పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేయాలన్నారు. అసెంబ్లీ జరిగే సమయంలో కూడా విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే ఇబ్బందులు, నష్టాలు తదితర అంశాలపై వివరించాలన్నారు. ఈ నెల 7వ తేదీ జరిగే పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో కూడా డ్రగ్స్ వినియోగం అనర్థాలను చర్చనీయాంశంగా చేర్చాలని సూచించారు. డ్రగ్స్ డీ ఎడిక్షన్ సెంటర్‌లో వైద్యులు, సిబ్బంది ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వానికి లేఖ రాస్తామని చెప్పారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా నిర్దిష్ట మందులను విక్రయించకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పక్కాగా నిర్వహించాలన్నారు. సమావేశంలో ఏఎస్పీ నాగేశ్వరరావు, మార్కాపురం సబ్‌కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, కనిగిరి ఆర్‌డీఓ కేశవర్ధన్ రెడ్డి, ఒంగోలు ఆర్‌డీఓ లక్ష్మీప్రసన్న, ప్రొహిబిషన్ అధికారి ఖాజామెహియుద్దీన్, డీఎంహెచ్‌ఓ పద్మజ, జీజీహెచ్ సూపరింటెండెంట్ జమున, డీటీసీ సుశీల, ఆర్‌ఐఓ సైమన్ విక్టర్, అధికారులు పాల్గొన్నారు.

టార్గెట్ టెన్..!

- పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక బోధన
- పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధనే లక్ష్యంగా ముందుకు..
- ఈ నెల 1 నుంచి వచ్చే ఏడాది మార్చి 10వ తేదీ వరకు ప్రత్యేక తరగతులు
- వంద రోజుల ప్రణాళిక తయారు
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి
- కూటమి ప్రభుత్వం ఇతర పనులతో ఒత్తిడి పెంచి వేధించినా.. సిలబస్ పూర్తిచేసిన ఉపాధ్యాయులు
- జిల్లాలో పరీక్షలు రాయనున్న 29,600 మంది పదో తరగతి విద్యార్థులు



స్టడీ అవర్‌లో పదో తరగతి విద్యార్థినులు

ఒంగోలు సిటీ:

విద్యార్థుల భవితకు తొలిమెట్టు పదో తరగతి. మొదటి మెట్టులోనే సరైన అడుగుపడితే భవిష్యత్తు బాగుంటుందని విద్యార్థులు, తల్లిదండ్రులు భావిస్తుంటారు. రేపటి భవిష్యత్తు కోసం మొదటి లక్ష్యాన్ని సాధించేందుకు పదో తరగతి విద్యార్థులు సన్నద్ధమవుతున్నారు. అందుకు తగ్గట్టుగా ఉపాధ్యాయులు వారిని సిద్ధం చేస్తున్నారు. ప్రత్యేకంగా పాఠ్యాంశాలు బోధిస్తూ శిక్షణ ఇస్తున్నారు. ప్రభుత్వం ఈ ఏడాది నుంచి సీబీఎస్ఈ సిలబస్ ఆధారంగా పదో తరగతి పరీక్షలు నిర్వహించనుంది. అందుకు తగ్గట్టుగా ప్రశ్నపత్రాల తయారీని ఎస్సీఈఆర్టీ సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలో పదో తరగతి విద్యార్థులను బాగా చదివించి మంచి మార్కులు సాధించేందుకు జిల్లా విద్యాశాఖ కసరత్తులు చేస్తోంది.

ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి...

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయులను తీవ్రంగా వేధించింది. ఉపాధ్యాయులను వారికి సంబంధం లేని పనులకు కూడా వాడుకుంటూ పాఠశాలల్లో విద్యార్థులకు సక్రమంగా పాఠ్యాంశాలు బోధన చేయనీయకుండా ఇబ్బందులు పెట్టింది. అయినా సరే విద్యార్థుల భవిష్యత్తే మాకు ముఖ్యమంటూ ఉపాధ్యాయులు ఒత్తిడికి గురవుతూనే సిలబస్ పూర్తి చేశారు. ప్రభుత్వం ఎన్ని కష్టాలకు గురిచేసినా ఎప్పటికప్పుడు సిలబస్ పూర్తి చేస్తూనే ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థుల ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తెలిపారు.

100 రోజుల ప్రత్యేక సన్నద్ధ కార్యక్రమం మొదలు...

సీబీఎస్ఈ పరీక్షలు రాస్తున్న పదో తరగతి విద్యార్థులను సిద్ధం చేసేందుకు 100 రోజుల ప్రత్యేక సన్నద్ధ కార్యక్రమాన్ని ప్రస్తుతం ప్రభుత్వం సిద్ధం చేసింది. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులకు వంద రోజులు ప్రత్యేక శిక్షణ ఇచ్చి పరీక్షలు రాయించేలా ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇచ్చింది. ప్రతిరోజూ ఉదయం 8 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పాఠశాలలు నడుపుతున్నారు. మొత్తం ఆరు పీరియడ్లు స్టడీ అవర్స్‌కు కేటాయించారు. ఆరో స్టడీ అవర్‌లో పరీక్ష నిర్వహిస్తారు. మొదటి పీరియడ్ ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, రెండో పీరియడ్ 9:15 నుంచి 10:40 గంటల వరకు, మూడో పీరియడ్ 10:55 నుంచి 12:15 గంటల వరకు, నాలుగో పీరియడ్ 1:15 నుంచి 2:30 గంటల వరకు, ఐదో పీరియడ్ 2:40 నుంచి 4 గంటల వరకు ఏర్పాటు చేసి స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. ఆ తర్వాత చివరి పీరియడ్‌లో 4:10 నుంచి 5 గంటల వరకు ప్రతిరోజూ పరీక్ష నిర్వహిస్తారు. ఇలా.. వంద రోజుల పాటు ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహించనున్నారు.

ఉపాధ్యాయులకు ప్రత్యేక సీసీఎల్‌ఎస్‌లు...

రానున్న వంద రోజుల్లో స్టడీ అవర్స్ నిర్వహించనున్న ఉపాధ్యాయులకు ప్రత్యేక సీసీఎల్‌ఎస్‌లు అందనున్నాయి. అయితే, సీసీఎల్‌ఎస్‌లు మంజూరు చేయడమేగానీ వాటిని ఇంతవరకు అమలు చేసిన పాపానపోలేదనే ఉపాధ్యాయ సంఘాల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విద్యాసంవత్సరంలో సిలబస్ మారినందువలన వాటి ప్రకారం పీరియడ్లు కేటాయించారు. వీటికోసం ప్రత్యేకంగా ఎస్సీఈఆర్టీ ప్రశ్నపత్రాలు ముద్రించింది. అందుకు తగ్గట్టుగా స్టడీ మెటీరియల్‌ను పాఠశాలలకు పంపిణీ చేశారు.

విద్యార్థులకు ఎంతో అనుకూలం :



పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు సమయం అనుకూలంగా ఉంది. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆరు పీరియడ్ల వలన విద్యార్థులకు సమయం సరిపోతుంది. ప్రిపరేషన్‌కు చాలా ఉపయోగం. పిల్లలు చాప్టర్ వైస్ టెస్టులు పెట్టమని అడుగుతున్నారు. వంద రోజుల యాక్షన్ ప్లాన్ విద్యార్థుల ప్రిపరేషన్‌కు అనుకూలంగా ఉంటుంది. మంచి ఫలితాలు సాధించాడానికి అనుకూలం.

ఏ సుధారాణి, మ్యాథమేటిక్స్

ప్రణాళికాబద్ధంగా తరగతులు :



పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో సబ్జెక్టు టీచర్లు ప్రణాళికలు రూపొందించుకోవాలి. ప్రతిరోజూ ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యార్థులను చదివించి వారిని సంసిద్ధులను చేయాలి. అలాగే డైలీ టెస్టుల నిర్వహణతో మంచి ఫలితాలు వస్తాయి. వంద రోజుల యాక్షన్ ప్లాన్‌ను సక్రమంగా అమలు చేయడానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కష్టపడాలి. అప్పుడే మంచి ఫలితాలు వస్తాయి.

అత్తోట కిరణ్‌కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి, ఒంగోలు

వైఎస్ జగన్‌ను కలిసిన అన్నా రాంబాబు



వైఎస్ జగన్‌తో అన్నా రాంబాబు, కృష్ణచైతన్య

మార్కాపురం: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి అన్నా రాంబాబు, ఆయన తనయుడు కృష్ణచైతన్య కలిశారు. నియోజకవర్గ పరిధిలో పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యలపై వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు సూచనలు చేసినట్లు వారు తెలిపారు. కార్యకర్తలకు అండగా నిలవాలని సూచించారన్నారు.

కత్తితో పొడిచి మహిళ హత్య

- వివాహేతర సంబంధం నేపథ్యంలో ఘటన



హత్యకు గురైన సుహాసిని

గిద్దలూరు రూరల్: వివాహేతర సంబంధం నేపథ్యంలో ఓ మహిళ హత్యకు గురైంది. గిద్దలూరు పట్టణంలోని 5వ వార్డు రజకవీధిలో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాచర్ల మండలానికి చెందిన పాకిని సుహాసిని (25) భర్త రెండేళ్ల క్రితం చనిపోవడంతో అదే మండలానికి చెందిన నాని అనే వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. తన ఇద్దరు పిల్లలతో కలిసి గిద్దలూరు పట్టణంలోని రజకవీధిలో ఇటీవల ఓ ఇల్లు అద్దెకు తీసుకుని సుహాసిని నివాసం ఉంటోంది. బతుకుదెరువు కోసం స్థానిక ఓ రెడీమేడ్ షాపులో పనిచేస్తోంది. ఈ నేపథ్యంలో నానికి–సుహాసినికి మధ్య మనస్పర్థలు తలెత్తి సుహాసిని ఉంటున్న ఇంట్లోకి వచ్చిన నాని.. కత్తితో గొంతు, పొట్ట, గుండెలపై దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు. సుహాసిని కేకలు గమనించిన స్థానికులు ఆమెను గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా, మార్గం మధ్యలో మృతి చెందింది. స్థానిక సీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ముగిసిన పాలిటెక్ ఫెస్ట్-24

- ఆకట్టుకున్న ప్రాజెక్టులు



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శివప్రసాద్

ఒంగోలు సిటీ: స్థానిక డీఏ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న పాలిటెక్ ఫెస్ట్–24 శుక్రవారం రెండోరోజుతో ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పీవీఎల్ శివప్రసాద్ మాట్లాడుతూ పాలిటెక్ ఫెస్ట్–24లో 10 పాలిటెక్నిక్ కళాశాలల నుంచి 56 ప్రాజెక్టులు ప్రదర్శించినట్లు తెలిపారు. మొదటి బహుమతిని సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ సెకండ్ షిఫ్ట్ పాలిటెక్నిక్ కాలేజీ, రెండో బహుమతిని కందుకూరు పాలిటెక్నిక్ కళాశాల గెలుచుకున్నట్లు వెల్లడించారు. మొదటి బహుమతి కింద రూ.25 వేలు, రెండో బహుమతిగా రూ.10 వేల నగదు అందజేశారు. రాష్ట్రస్థాయి టెక్‌ఫెస్ట్‌కు ప్రకాశం జిల్లా నుంచి 22 ప్రాజెక్టులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ టెక్‌ఫెస్ట్‌కు జిల్లాలోని స్కూల్స్ నుంచి 9, 10 తరగతుల విద్యార్థులు సుమారు 1,500 మంది హాజరై ప్రాజెక్టులు ప్రదర్శించినట్లు తెలిపారు. కార్యక్రమంలో భగీరథ కెమికల్ లిమిటెడ్ హెచ్‌ఆర్ రమేష్‌చౌదరి, ప్రిన్సిపాల్ కె.మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.



మొదటి బహుమతి అందుకుంటున్న సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థులు

అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, తదితరులు



జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎస్పీ దామోదర్, పోలీస్ అధికారులు

- వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు వన్‌టౌన్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ దేశం కోసం చేసిన సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ ఆయన జీవితాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఒంగోలులోని హెచ్‌సీఎం కళాశాల ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి, కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ లక్ష్మానాయక్, బీసీ సంక్షేమ శాఖాధికారి అంజల, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కుల నిర్మూలనకు పాటుపడిన అంబేడ్కర్

- ఎస్పీ దామోదర్

ఒంగోలు టౌన్: సమాజంలో అమానవీయ పరిస్థితులకు కారణమవుతున్న కుల నిర్మూలన కోసం డాక్టర్ అంబేడ్కర్ ఎంతో పాటుపడ్డారని ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన గొప్ప రాజనీతిజ్ఞుడు అంబేడ్కర్ అని కొనియాడారు. బడుగు, బలహీనవర్గాలు, దళితుల సామాజిక హక్కుల సాధన కోసం అంబేడ్కర్ పోరాడారని చెప్పారు. సమాజంలో పేరుకుపోయిన వివక్షతను అంతమొందించేందుకు రాజ్యాంగాన్ని ఆయుధంగా ఉపయోగించారన్నారు. చట్టం ముందు అందరూ సమానులేనన్న ప్రాథమిక హక్కులు ప్రసాదించారని తెలిపారు. అంబేడ్కర్ ఆశయాలను ప్రతిఒక్కరూ నెరవేర్చేందుకు కృషి చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, డీఎస్పీ కె.శ్రీనివాసరావు, డీపీఓ ఏఓ రామ్మోహనరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, మహిళా పీఎస్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, ఆర్‌ఐలు రమణారెడ్డి, రమేష్ కృష్ణన్, సీతారామిరెడ్డి, ఆర్‌ఎస్‌ఐలు పాల్గొన్నారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL

31-31-21, Saibaba Street, Daba Gardens, Visakhapatnam-530020.

OA No.713/2024

Between:
Union Bank of India (Erstwhile Andhra Bank) represented by its Manager, C.S.R Sarma College Branch, Ongole, Prakasam district ..Applicant/Bank
And:
1. Mr Tanguturi Venkata Subramanya Sarma
2. Mrs Vemuri Naga Jyothirmai ..Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

Defendants 1 to 2

1.Mr Tanguturi Venkata Subramanya Sarma, S/o Siva Kalidas, residing at#1-2-8, Sitarampuram, Nagapadgala Temple, Ongole, Prakasam dt-523001
2.Mrs Vemuri Naga Jyothirmai, W/o Tanguturi Venkata Subramanya Sarma, residing at#1-2-8, Sitarampuram, Nagapadgala Temple Ongole, Prakasam dt-523001

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act 1993 against the above defendants for recovery of loan amount together with current and future interest, costs and for other reliefs

The abovementioned defendant/s are therefore hereby directed to appear before this Tribunal in person or through an advocate or duly authorized agent, in support of your defense to show cause on 18.12.2024 at 10.30 A.M as to why relief's prayed for should not be granted.

Take notice that in case of default the application will be heard and determined in your absence.

Given under my hand and the seal of this tribunal on this the day of 27th November 2024 at Visakhapatnam.

Signature of the officer
Authorized to issue summons

DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM

Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

Case No. : OA 877/2024

Summons under sub-section (4) of section 19 of the Act, read with Sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Union Bank of India,
Kunchepalli Branch, Prakasam District - 523240
Vs
Mrs Pulli Suchitra

To,
1. Defendant-1: Mrs Pulli Suchitra, W/o P.Prem Kumar, D.No.4-1468, Podili Road, 4th Lane, Sai Nagar, Prakasam District-523240
2. Defendant-2: Mrs P.Prem Kumar, S/o Devasahayam, D.No.4-1468, Podili Road, 4th Lane, Sai Nagar, Prakasam District-523240

PAPER PUBLICATION

WHEREAS, OA 877/2024 was listed before Hon'ble Presiding Officer/Registrar on 09/12/2024

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against You for recovery of debts of (Rs.38,62,034.55/- application along with copies of documents etc. annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, You, the Defendants are directed as under:
(i) to show cause within thirty days of the Service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the Written Statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on 09/12/2024 at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this date: 21.11.2024

Signature of the Officer
Authorised to issue summons

హోంగార్డుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవంలో ఎస్పీ దామోదర్



ప్రశంస పత్రాలు అందుకున్న హోంగార్డులతో ఎస్పీ దామోదర్

ఒంగోలు టౌన్: హోంగార్డులు పోలీసుశాఖలో అంతర్భాగమని, విధి నిర్వహణలో వెన్నెముక వలే నిలిచి నిజాయితీగా ఉత్తమ సేవలు అందిస్తున్నారని, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన 62వ హోంగార్డు వ్యవస్థాపక దినోత్సవంలో ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ జిల్లాలో హోంగార్డుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ, డిజిటల్ గుర్తింపు కార్డులు, పోలీస్ క్యాంటీన్ కార్డ్, నెలకు రెండు రోజుల వేతనంతో కూడిన సెలవులు ఇస్తున్నామని తెలిపారు. మహిళా హోంగార్డులకు మూడు నెలల ప్రసూతి సెలవులు మంజూరు చేస్తున్నామన్నారు. పోలీస్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి హోంగార్డులకు సివిల్ పోలీసుల్లో 15 శాతం కోటా, ఏపీఎస్పీలో 25 శాతం కోటా కల్పిస్తున్నట్లు తెలిపారు. హోంగార్డు కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా 444 మందికి రూ.50 వేల చొప్పున రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రూ.లక్షకు పెంచిన తర్వాత 272 మందికి రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. హోంగార్డుల కుమార్తెల పెళ్లికి, వైద్య చికిత్సల కోసం సహాయంగా రూ.5 వేలు ఇస్తున్నట్లు చెప్పారు. విధి నిర్వహణలో రిటైరైన హోంగార్డులకు, మరణించిన వారికి ఒక రోజు వేతనంతో స్వచ్ఛందంగా రూ.5 లక్షలు అందజేస్తున్నట్లు చెప్పారు. హోంగార్డు కుటుంబ సభ్యుల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, వారికి ఏదైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ఎస్పీ కోరారు. ఇటీవల జిల్లాలోని కనిగిరి పీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు దొంగతనం చేసి పారిపోతున్న వ్యక్తిని పట్టుకున్నాడని ప్రశంసించారు. పరేడ్‌లో కమాండర్‌గా వ్యవహరించిన హనుమంతరావుతో పాటు ఉత్తమ సేవలు అందించిన 14 మంది హోంగార్డులకు ప్రశంసపత్రాలు అందజేశారు. అనంతరం పోలీసు పరేడ్ గ్రౌండ్ నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్‌బాబు, ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ కె.శ్రీనివాసరావు, ఆర్‌ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

పెద్దదోర్నాల: వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న మగ ఆరోగ్య కార్యకర్తలను విధుల నుంచి తొలగించకుండా ఉద్యోగ భద్రత కల్పించాలని యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జె.వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భరత్ భూషణ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2001, 2002 వ సంవత్సరంలో పలు జీ.ఓలతో జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా నియమితులైన ఆరోగ్య సిబ్బంది దాదాపు 1500 మంది వరకు ఉన్నారని అన్నారు. 20 ఏళ్ల నుంచి ఉద్యోగ బాధ్యతల్లో ఉండి, ఏనాటికైనా రెగ్యులర్ అవుతామన్న ఆశతో, అర కొర వేతనాలతో ఇంత కాలం విధులు నిర్వహించారన్నారు. అయితే ఇటీవల తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు మగ ఆరోగ్య కార్యకర్తలను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ చర్యల వల్ల ఎన్నో ఏళ్ల నుంచి ఉద్యోగాలు చేసుకుంటున్న వారి కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. వీరిని తొలగించకుండా ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు.